ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట

ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన హోమంలో పాల్గొన్న గ్రామస్తులు, మంగళహారతులతో మహిళలు

తాండూర్, నవంబర్ 13 : మండలంలోని ద్వారకాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు గ్రామస్తులంతా విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా కుంకుమ పూజలు, యాగాలు, భజనలు, అన్నదానాలు నిర్వహించారు. రెండో రోజు జరిగిన ధ్వజారోహణ కార్యక్రమంలో మండలంలోని నాయకులు, అధికారులు పాల్గొన్నారు. చివరి రోజు బుధవారం పురోహితుడు కిషోర్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేశారు. మాజీ ఎంపీపీ మాసాడి శ్రీదేవి, మాసాడి రమేశ్, ఎల్లాకుల రవి, ఎల్లాకుల సురేశ్, మాసాడి రామకృష్ణ, చంద్రగిరి శ్రీనివాస్, పోల వేణి మల్లేశ్, మాసాడి ప్రదీప్, మాసాడి లక్ష్మణ్, అధికారులు, నాయకులు, దాతలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 13 : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని జనకాపూర్ వార్డు, మేకల వాడలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను బుధవారం మున్సిపల్ కమిషనర్ భుజంగరావుతో కలిసి పరిశీలించారు. సర్వే సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాలని, నిర్ణీత నమూనాలో పొందుపరిచిన ప్రతి అంశాన్నీ తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే చేపట్టే ముందు రోజు సంబంధిత ఇండ్ల యజమానులకు ముందస్తు సమాచారం అందించి అవసరమైన పత్రాలతో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్‌లో కలెక్టర్ పరిశీలన..

సీసీసీ నస్పూర్, నవంబర్ 13 : నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11, 23 వార్డుల్లో సర్వే ప్రక్రియ తీరును మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. ఆయా బ్లాకుల్లో పర్యటించిన ఆయన, ఎన్యూమరేటర్లకు పలు సలహాలు, సూచనలు చేశారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేయాలని సూచించారు. అలాగే 23వ వార్డులో కొనసాగుతున్న అమృత్ 2.0 పనులను పరిశీలించారు. అనంతరం ఆయన తీగల్‌పహాడ్ జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రెబ్బెన, నవంబర్ 13 : రెబ్బెన మండలం బుద్దనగర్‌లో ఏర్పాటు చేసి సర్వేను కుమ్రం భీం ఆసిఫాబాద్ డీడీపీవో భిక్షపతి పరిశీలించారు. సర్వే పకడ్బందీగా యాలని సిబ్బందికిసూచించారు. పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, ఎన్యూమరేటర్ రవికుమార్ ఉన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

సిర్పూర్(టీ), నవంబర్ 13 : రైతులు తమ పత్తి పంటను సీసీఐ కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు సూచించారు. మండలకేంద్రంలోని శ్రీరామ కాటన్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోళ్లను బుధవారం అధికారికంగా ప్రారంభించారు. కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య, సీపీవో వెంగళ్‌రెడ్డి, ఏడీ మనోహర్, మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్, ఏవోలు గిరిషన్, ప్రేమలత, నాయకులు ఎల్ములే శంకర్, నీరటి సత్యనారాయణ, వొడ్డెటి నానయ్య, అశోక్, సాయి బనార్కర్ పాల్గొన్నారు.

కౌటాల, నవంబర్ 13 : మండల కేంద్రంలోని శ్రీ వాసవిమాత జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోళ్లను ఎమ్మెల్యే, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రారంభించారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి బాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

జైనూర్, నవంబర్ 13 : మండల కేంద్రంలోని పులాజీ బాబా జిన్నింగ్‌లో సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ ప్రారంభించారు. మార్కెటింగ్ శాఖ డీఎం హెచ్ హైమద్, సీసీఐ సీపీవో నరేశ్, జిన్నింగ్ నిర్వాహకులు రితేశ్ రాథోడ్, సుబూర్ ఖాన్, పాక్స్ చైర్మన్ కొడప హన్మపటేల్, సీఐ ఈ రమేశ్, ఎస్ఐలు రామారావు, డీ సాగర్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు మడావి భీంరావ్, వ్యాపారవేత్తలు ఎం రమేశ్, ఎన్ విశ్వంబర్, భుట్టోకాన్, లక్ష్మణ్, మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లు, పంద్ర షేకు, రాజకుమార్, లింగు, రాధాబాయి, నాయకులు మెస్రం అంబాజీ రావ్, కుమ్ర శ్యాంరావ్, శ్రీపతి లింగా గౌడ్, బొడ్డు కిరణ్, మండల మాజీ ఉపాధ్యక్షుడు చిర్లే లక్ష్మణ్, మార్కెట్ కమిటీ ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా విశ్వనాథ్..

జైనూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా సిర్పూర్(యూ) మండలం పాములవాడకు చెందిన కుడ్మేత విశ్వనాథ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా ఉట్నూర్ మండలం చెక్‌పోస్ట్ కొత్తగూడెంకు చెందిన బానోత్ జయవంత్‌రావ్‌ను నియమించగా, డైరెక్టర్లుగా (సభ్యులుగా) పంద్రా షేకు, జాదవ్ లోకెందర్, తొడసం రాధాబాయి, మడావి కృష్ణ, ఆడ లింగు, ఆడ రాజ్‌కుమార్, కోవ రేణుక, ఆడ నీలాబాయి, ఆత్రం విశ్వనాథ్, ఆత్రం భుజంగరావు, ఉట్నూరు సహకార చైర్మన్ సామ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి, సిర్పూర్ (యూ) ఏడీఏ వెంకట్, జైనూర్ పంచాయతీ ప్రత్యేక అధికారిని నియమిస్తూ ప్రభుత్వ ఏపీసీ సెక్రటరీ రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు.

వైద్య సేవలు సక్రమంగా అందించాలి

దండేపల్లి, నవంబర్ 13 : ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు వైద్య సేవలు సక్రమంగా అందించాలని మంచిర్యాల డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్ అన్నారు. దండేపల్లి మండలం నెల్కివెంకటాపూర్ ఉప కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. జిల్లాలోని అన్ని ఆయుష్మాన్ ఉప కేంద్రాల్లో టీకాల కార్యక్రమంలో రోజూ సమయపాలన పాటించాలన్నారు. ఉప కేంద్రంలో మందుల వివరాలు, వాటి గడువు తేదీలను నమోదు చేసుకోవాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు రిజిస్టర్‌లో సంతకం చేసుకున్న తర్వాతనే డ్యూటీకి వెళ్లాలని, మూవ్‌మెంట్ రిజిస్టర్‌ను గర్భిణుల ఈడీడీ లిస్టును, ప్రభావిత హైరిస్క్ గర్భిణుల వివరాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిబ్బంది మనీష, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

అనుమతులు కలిగి ఉండాలి

నస్పూర్, నవంబర్ 13 : జిల్లాలో దివ్యాంగుల సంక్షేమాన్ని నిర్వహించే ఆశ్రమాలు, పాఠశాలలు, వివిధ సంస్థలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా మహిళా దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి స్వరూపరాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 14న సాయంత్రం 5 గంటలలోగా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

ఉన్నత విద్యకు 'పది' పునాది

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్
- తీగల్‌పహాడ్ జడ్పీ ఉన్నత పాఠశాల సందర్శన

సీసీసీ నస్పూర్ : విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

సీసీసీ నస్పూర్, నవంబర్ 13 : ఉన్నత విద్యకు పదోతరగతి ఒక పునాదిలాంటిదని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ విద్యార్థులకు సూచించారు. తీగల్‌పహాడ్‌లోని జడ్పీహెచ్ఎస్‌ను బుధవారం ఆయన సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. పోటీ పరీక్షల్లో వచ్చే కొన్ని ప్రశ్నలు 10వ తరగతి పాఠ్యాంశాల్లోని వేనని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి, వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, పాఠశాల, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించినప్పుడు తప్పనిసరిగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు తమ విధులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని ఆదేశించారు. చదువుల్లో వెనుకబడిన వారిని గుర్తించి, ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం..

నస్పూర్ మున్సిపాలిటీలోని సీతారాంపల్లిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీశ్‌తో కలిసి కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చే సమయంలో నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకం, తేమ యంత్రాలు, తాగునీరు, టెంట్లు, గన్ని సంచులు, టర్పాలిన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భీమారంలో..

భీమారం, నవంబర్ 13 : భీమారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వివేక్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.

చెన్నూర్‌లో ఎమ్మెల్యే..

చెన్నూర్ రూరల్, నవంబర్ 13 : చెన్నూర్ మండలం కిష్టంపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. ఆయన వెంట చెన్నూర్ తహసీల్దార్ మల్లికార్జున్, ఐకేపీ ఏపీవో ప్రమీల, నాయకులు మూల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 13 : జాతీయ సాధన సర్వే(డిసెంబర్ 4న)లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి యాదయ్య పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలికల పాఠశాలలో బుధవారం జాతీయ సాధన సర్వేపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారాంత పరీక్షలు, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ అర్థవంతమైన బోధన చేయాలని, విద్యార్థులు చదివిన అంశాలు అవగాహన అయ్యేలా చూడాలని తెలిపారు. పదోతరగతిలో ఉత్తమ ఫలితాల కోసం నేటి నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వారానికి నాలుగు పాఠశాలలు సందర్శిస్తూ దిశా నిర్దేశం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి వెంకటేశ్వర స్వామి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు సత్తా చాటాలి..

నస్పూర్, నవంబర్ 13 : జాతీయ సాధన సర్వే-2024లో విద్యార్థులు సత్తా చాటాలని మంచిర్యాల డీఈవో యాదయ్య సూచించారు. సైన్స్ కేంద్రంలో జిల్లాలలోని ప్రభుత్వ ఉన్నత, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాదిరి ప్రశ్నాపత్రాలను విద్యార్థులందరితో సాధన చేయించాలన్నారు. సులువుగా జవాబులు గుర్తించే మెళకువలను విద్యార్థులకు నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు చౌదరి శ్రీనివాస్, సత్యనారాయణమూర్తి, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ దామోదర్ రావు, డీసీబీ సెక్రటరీ భీమ్‌రావ్, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, ఎంఈవో మాలవీ దేవి, కుమార్, కుమరాస్వామి పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూలు చేయాలి

కాసిపేట, నవంబర్ 13 : ఇంటి పన్నులను ఈ నెలాఖరు వరకు 100 శాతం వసూలు చేయాలని మంచిర్యాల డీపీవో వెంకటేశ్వర్‌రావు సిబ్బందిని ఆదేవించారు. కాసిపేట మండలం ముత్యంపల్లి పంచాయతీని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. పారిశుధ్య పనులు, నర్సరీని పరిశీలించారు. రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, పారిశుధ్య పనులు నిరంతరంగా చేయాలని, రోజువారీగా సెగ్రిగేషన్ చేసి తడి, పొడి చెత్తను వేరుచేయాలని ఆదేశించారు. అనంతరం కుల గణన తీరును పరిశీలించారు. ఎంపీవో సర్దార్ అలీ పాల్గొన్నారు

రిటైర్డ్ పోలీసుల సమస్యల పరిష్కారానికి కృషి

మంచిర్యాల అర్బన్, నవంబర్ 13 : రిటైర్డ్ పోలీసుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జిల్లా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏజెల్ల శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్‌సిటీ క్లబ్‌లో బుధవారం జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వారి సమస్యలపై ఇటీవల కాలంలో నూతనంగా రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు, ప్రతి జిల్లాలో ఓ కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతోనే మంచిర్యాలలో మొదటి సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. విరమణ పొందిన వారికి ఎంప్లాయిమెంట్ హెల్త్ స్కీం అమలు చేయడంలేదన్నారు. ఉద్యోగులకు అందించే హెల్త్ స్కీంకు సంబంధించి రూ.600 అలవెన్స్ ఇస్తారని, దానిని రూ.వెయ్యికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2024 మార్చి తరువాత నుంచి విరమణ పొందిన ఉద్యోగులకు జీపీఎఫ్ గ్రాడ్యూటీ, ఈఎల్ఎం టాక్స్‌మెంట్, గ్రాడ్యూటీ కమిషన్‌కు సంబంధించిన అమౌంట్ రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎం రాజమళ్ల రెడ్డి, గౌరవాధ్యక్షుడు సీహెచ్ రాజమౌళి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ టీ వేణుగోపాల స్వామి, జాయింట్ సెక్రటరీ ఎండీ తాహెరుద్దీన్, మంచిర్యాల గౌరవాధ్యక్షుడు జే నారాయణ రావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రిటైర్డ్ పోలీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జోనల్ క్రీడలు

లక్షెట్టిపేట, నవంబర్ 13 : పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో నిర్వహిస్తున్న కాళేశ్వరం జోనల్ స్థాయి పదో స్పోర్ట్స్‌మీట్-2024 క్రీడలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మూడోరోజు బుధవారం వివిధ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులు సెమీఫైనల్స్‌కు చేరుకున్నారు. అలాగే అండర్-14, 17 ఖోఖోలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో చిట్యాల, నందిమేడారం క్రీడాకారులు నిలిచారు. అండర్-14 చెస్‌లో రామగుండానికి చెందిన శ్రావణి (ప్రథమ), బెల్లంపల్లికి చెందిన మానస (ద్వితీయ).., అండర్-17లో లక్షెట్టిపేట గురుకులానికి చెందిన శ్రీహర్ష (ప్రథమ), గాయత్రీ (ద్వితీయ) విజయం సాధించారు. వీటితో పాటు క్యారమ్స్, జవెలింగ్‌త్రో, లాంగ్ జంప్, హైజంప్ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ క్రీడలు గురువారంతో ముగియనున్నట్లు జోనల్ ఇన్‌చార్జి అరుణకుమారి, ప్రిన్సిపాల రమాకళ్యాణి, డీసీవో నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తె, మట్టెలు, చీర పంపిణీ

కాసిపేట, నవంబర్ 13 : కాసిపేట మండల కేంద్రానికి చెందిన పెద్దపల్లి తిరుపతి-లక్ష్మి దంపతుల కుమార్తె ప్రణీత వివాహానికి రాష్ట్ర కాచిగూడ మున్నూరుకాపు మహాసభ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ సహకారంతో పుస్తె, మెట్టెలు, చీర అందించారు. బుధవారం పెళ్లి కూతురు ఇంటికి వెళ్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లక్ష్మణ్ పటేల్, కాసిపేట మండలాధ్యక్షుడు అగ్గి సత్తయ్య పంపిణీ చేశారు. మున్నూరు కాపు సంఘం జిల్లా యూత్ నాయకులు రాకం సంతోష్, మండల నాయకులు ఉష్కమల్ల గోపాల్, తిరుపతి, పెద్దపల్లి శంకర్, కాసు సురేందర్, గుర్రాల వేణు, నాయకులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, నవంబర్ 13 : పేదింటి యువతి వివాహానికి బెల్లంపల్లి శ్రీ వాసవి భజన బృందం సహాయక సంఘం చేయూతనందించింది. ఆకెనపల్లి గ్రామపంచాయతీ పరిధి పెద్దదుబ్బ గ్రామానికి చెందిన భాగ్య-యదగిరి కూతురు లావణ్యకు ఈ నెల 17న వివాహం నిశ్చయమైంది. నిరుపేద కుటుంబం కావడంతో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్ పుస్తెలు, మట్టెలను అందజేశారు. బృందం అధ్యక్షుడు చిలువేరు దయాకర్, ముఖ్య సలహాదారు రేణిగుంట్ల శ్రీనివాస్, సహాయక కార్యదర్శి జైన శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

ఆనంద నిలయానికి సరుకులు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 13 : మంచిర్యాలకు చెందిన ఇటకారి సత్యనారాయణ-వసంత కూతురు సాంస్కృతిక జన్మదినం సందర్భంగా బుధవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆనంద నిలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెలకు సరిపడా రూ.20 వేల విలువగల కిరాణా సామాన్లు నిర్వహకులకు అందజేశారు. కార్యక్రమంలో ఐఆర్‌సీఎస్ జిల్లా మాజీ కోశాధికారి పడాల రవీందర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బదిలీ ఏజెంట్‌కు సన్మానం

శ్రీరాంపూర్, నవంబర్ 13 : శ్రీరాంపూర్ ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్‌గా బదిలీపై వచ్చిన రాజేందర్‌ను బుధవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించారు. ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, ఏరియా సహాయ కార్యదర్శి కొమురయ్య, మారపెల్లి సారయ్య, సదానందం, పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉన్నత అవకాశాలు

కౌటాల, నవంబర్ 13 : విద్యార్థులకు అనేక రంగాల్లో ఉన్నత అవకాశాలు ఉన్నాయని, బాగా చదివి సద్వినియోగం చేసుకోవాలని డీఐఈవో కళ్యాణి సూచించారు. కౌటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని రికార్డులను పరిశీలించారు. వొకేషనల్ వారికి వృత్తి పరమైన అన్ని రకాల ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్నాయని తెలిపారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ బాలకిషన్ రావు, అధ్యాపకులున్నారు.

వృద్ధాశ్రమానికి విరాళం

సీసీసీ నస్పూర్, నవంబర్ 13 : ఎన్‌పీడీసీఎల్ మంచిర్యాల ఆధ్వర్యంలో నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సీసీసీ ఆర్కే-5 కాలనీలో గల శ్రీసాయి వృద్ధుల ఆశ్రమానికి మంగళవారం విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్, డీఈ ఖైసర్ రూ.20 వేల చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్‌పీడీసీఎల్ సీఎండీ సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆర్థిక సాయం చేస్తున్న క్రమంలో మంచిర్యాల జిల్లా శాఖ నుంచి సీసీసీలోని శ్రీసాయి అనాథ వృద్ధుల ఆశ్రమానికి సాయం చేసినట్లు తెలిపారు. జిల్లాలోని విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగుల నుంచి సేకరించిన రూ.20 వేలను చెక్కు రూపంలో అందించామన్నారు. ప్రతి నెలా ఆశ్రమానికి తమ వంతుగా రూ.20వేలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు లింగమూర్తి, మిట్టపల్లి మధు, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు కౌన్సెలింగ్

శ్రీరాంపూర్, నవంబర్ 13 : శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్, స్టోర్‌లో పనిచేస్తున్న మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు సర్వేస్‌లో 16 డిజిగ్నేషన్లలో ఉద్యోగాలు కల్పించేందుకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ కమిటీ సభ్యుడు, ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం శ్రీధర్ రావు, డీవైజీఎం అరవిందరావు, ఐఈడీ ఎస్ఈ కిరణ్‌కుమార్ మహిళా ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. 85 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఎంపికైన వారికి తగిన శిక్షణ ఇవ్వనున్నట్లు, ఆ తర్వాతనే పోస్టింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ డీవైజీఎం రవీందర్, స్టోర్ డీజీఎం మల్లయ్య, డీవైఎస్ఎంవో డాక్టర్ రమేశ్ బాబు, పీఎం కాంతారావు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

లక్షెట్టిపేట, నవంబర్ 13 : విద్యార్థి దశ నుంచే చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థీ పట్టుదల, క్రమశిక్షణతో చదువాలని, లక్ష్యం ఎంచుకొని సాధనకు కృషిచేయాలని సూచించారు. అనంతరం చిల్డ్రన్స్ డే సందర్భంగా పిల్లలకు క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేసి, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్‌కుమార్, ఏజీపీ సత్యం, న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, సురేందర్, రాజేశ్వర్, శ్రీధర్, ప్రదీప్, సత్తన్న, ప్రకాశం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కనక రాజు మృతి తీరని లోటు

జైనూర్, నవంబర్ 13 : పద్మశ్రీ అవార్డు గ్రహీత కనక రాజు మృతి ఆదివాసీ సమాజానికి తీరని లోటు అని రాణి దుర్గావతి, మహిళా ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు గోడం జంగుబాయి అన్నారు. జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో కనకరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎంతోమంది ఆదివాసులను కనకరాజు గుస్సాడీ కళాకారులుగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షురాలు ఆత్రం తులిసీబాయి, సభ్యులు అనక రాంబాయి, కుర్సెంగ గంగాబాయి, ఆత్రం తీర్థబాయి, కుమ్ర రాధాబాయి పాల్గొన్నారు.

ప్రజల రక్షణే పోలీసుల ధ్యేయం

తాండూర్, నవంబర్ 13 : ప్రజల రక్షణ, భద్రతే పోలీసుల ధ్యేయమని తాండూర్ ఎస్ఐ డీ కిరణ్‌కుమార్ అన్నారు. తాండూరు సీఐ కుమారస్వామి పర్యవేక్షణలో ఎస్ఐ, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కాసిపేటలో మంగళవారం రాత్రి 'పోలీస్ నైట్ హాల్ట్' నిర్వహించారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మూఢనమ్మకాల నిర్మూలన, అడవుల సంరక్షణ, సైబర్ క్రైం, కలప స్మగ్లింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, ట్రాఫిక్ నింబంధనలు, నాటుసారా పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలు చెల్లించిన వారికి తిరిగి రుణాలు

సిర్పూర్(యూ), నవంబర్ 13 : బ్యాంక్ ద్వార తీసుకున్న రుణాలను చెల్లిస్తే తిరిగి రుణాలు ఇస్తామని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిర్పూర్(యూ) బ్రాంచ్ ఫీల్డ్ అధికారి గొరికపుడి కిశోర్ పేర్కొన్నారు. మండలంలోని దనోరా గ్రామంలో బుధవ